క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



సుల్తాన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

రాయికోడ్(అందోల్): మండల పరిధిలోని సింగితం గ్రామానికి చెందిన మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ సుల్తాన్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా హైదారాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కాంగ్రెస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహమ్మద్ సుల్తాన్ మాట్లాడుతూ సొంతగూటికి చేరడం ఆనందంగా ఉందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

నారాయణఖేడ్: నియోజకవర్గంలో బీఆర్ఎ



సురేష్ షెట్కార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ మోతీబాయి

స్‌కు భారీషాక్ తగిలింది. నాగల్‌గిద్ద బీఆర్ఎస్ ఎంపీపీ మోతీబాయి తన అనుచరులతో మాజీ ఎంపీ, జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌షెట్కార్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శంకరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు. నాగల్‌గిద్ద బీఆర్ఎస్ జెడ్పీటీసీ రాజురాథోడ్ ఇటీవల బీజేపీలో చేరారు. తాజాగా ఎంపీపీ కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్‌కు భారీషాక్ తగిలినట్లయ్యింది.

నియామకం

జహీరాబాద్: జవహర్ బాల్‌మంచ్ ఉమ్మడి మెదక్ జిల్లా కో–ఆర్డినేటర్‌గా జహీరాబాద్‌కు చెందిన పురుషోత్తం నియమితులయ్యారు. ఈ మేరకు స్టేట్ చైర్మన్ రిషికేష్‌రెడ్డి, నేషనల్ కోఆర్డినేటర్ అశోక్‌మరిదాస్ నియామకపు ఉత్తర్వులు బుధవారం జారీ చేశారు.

బీజేపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం



రైతులతో మాట్లాడుతున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో బుధవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా బీజేపీ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. దేశంలో ప్రధాని మోడీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో బీజేపీ మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రచార రథానికి పూజలు



ప్రచార రథానికి పూజలు చేస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు సంబంధించిన ఎన్నికల ప్రచార రథానికి మండల పరిధిలోని దాదిగూడెం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నీలం మధుకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా జగదీశ్వర్‌రెడ్డి



నియామక పత్రం అందజేస్తున్న శివసేనరెడ్డి

జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా జహీరాబాద్‌కు చెందిన జగదీశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి దామోదర రాజనర్సింహా, కాంగ్రెస్ నాయకులు గిరిధర్‌రెడ్డి, ఉజ్వల్‌రెడ్డి, చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



హత్నూర: దత్తాత్రేయస్వామికి తలంబ్రాలు సమర్పిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ



కల్హేర్: శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బీబీ పాటిల్



పటాన్‌చెరు: కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సంగారెడ్డి టౌన్: కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నాయకులు

కల్యాణం.. కమనీయం

కనుల పండువగా శ్రీరామ నవమి



జహీరాబాద్: సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

జిల్లావ్యాప్తంగా శ్రీరామ నవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.



కొండాపూర్: అనంతసాగర్‌లో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



జిన్నారం: ఉత్సవాల్లో పాల్గొన్న జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు



కంగ్టి: రాంతీర్థ్‌లో నిర్వహించిన సీతారామ కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



న్యాల్‌కల్: రామలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పటాన్‌చెరు టౌన్: రామలింగేశ్వర ఆలయంలో కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు



నారాయణఖేడ్: శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మునిపల్లి: సీతారామ ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ మీనాక్షి, నాయకులు



రామచంద్రాపురం: స్వామివారిని దర్శించుకుంటున్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధా



కోహీర్: శ్రీరామ మందిరం ఆవరణలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



జిన్నారం: రామాలయంలో...



వట్‌పల్లి: కన్‌సాన్‌పల్లిలో...



జహీరాబాద్: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



ఝరాసంగం: శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

పుత్రకామేష్టి యాగానికి మంచి స్పందన



యాగంలో పాల్గొన్న దంపతులు

నర్సాపూర్: తమ ఆశ్రమంలో నిర్వహించిన పుత్రకామేష్టి యాగానికి మంచి స్పందన లభించిందని సువిజ్ఞాన ఆశ్రమ వ్యవస్థాపకుడు ఆచార్య సత్యవీర్ అన్నారు. బుధవారం చైత్రమాసం పుష్యమి నక్షత్రం, శ్రీరామనవమి అరుదైన కలయికలో తమ ఆశ్రమంలో పుత్రకామేష్టి యాగం చేశామని, మెదక్, హైదరాబాద్‌తోపాటు వివిధ జిల్లాలకు చెందిన పలువురు దంపతులు అధికసంఖ్యలో యాగంలో పాల్గొన్నారని ఆయన చెప్పారు. యాగం అనంతరం వారికి అవసరమైన ఆయుర్వేద మందులు అందజేశామని సత్యవీర్ తెలిపారు.

అన్ని రంగాల్లో రాణించాలి

పద్మశాలీ సంఘం నేత జయరాం

మనోహరాబాద్(తూప్రాన్): పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కాళ్లకల్ గ్రామ పద్మశాలీ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడుగా బొమ్మ బాలకిషన్, ప్రధాన కార్యదర్శిగా గుండు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడుగా హరినాథ్, ఉపాధ్యక్షుడుగా గుండు పుండరీకం, మేర్గు భిక్షపతి, సహాయ కార్యదర్శిగా కుమార్, బండారి శ్రీనివాస్, సత్యనారాయణ, కోశాధికారిగా అశోక్, మహిళా అధ్యక్షురాలిగా శివలక్ష్మి, యూత్ అధ్యక్షుడుగా చెడుదీప్ అమరేందర్, ప్రధాన కార్యదర్శిగా రచ్చ సాయికుమార్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మహేందర్, భిక్షపతి, వెంకటరమణ, రాజు, రమేశ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎంపీటీసీ



రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీటీసీ సంధ్యారాణి

నర్సాపూర్: మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి ఎంపీటీసీ సభ్యురాలు సంధ్యారాణి సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15న మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితోపాటు తాను బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరానన్నారు. అప్పుడు తాను సీఎంను కలువడానికి వీలు పడలేదని చెప్పారు. బుధవారం అపాయింట్‌మెంటు లభించడంతో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశానని సంధ్యారాణి తెలిపారు.

జన జాతరను జయప్రదం చేయండి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్

సంగారెడ్డి అర్బన్: మహనీయులను స్మరించుకుంటూ ఈ నెల 23న సంగారెడ్డిలో సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జన జాతర జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ అన్నారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), కల్లు గీత కార్మిక సంఘం (కేజీకేఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ నెల మహనీయుల పుట్టిన నెల అని తెలిపారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్ 11 జ్యోతిబాఫూలే జయంతి, ఏప్రిల్ 14 డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతులు జయప్రదంగా జరిగాయన్నారు. జన జాతర జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు హాజరకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు న్యాయవాది సుభాష్ జిల్లా, సహాయ కార్యదర్శి దాసు, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశోక్

టమాట సాగు.. లాభాలు బాగు

యాజమాన్య పద్ధతులతో అధిక రాబడి

- తక్కువ నీటి సౌలభ్యంతో సాగు విస్తీర్ణం
- అంతర పంటలపై రైతుల ఆసక్తి

వివిధ కారణాలతో వ్యవసాయం నేడు భారంగా మారింది. ఓ వైపు గిట్టుబాటు ధర లేక మరోవైపు కూలీల కొరత, నీటి ఎద్దడి, ఎరువులు, పురుగుమందులు రేట్లు అధికంగా పెరగడం ద్వారా ఎంతోమంది రైతులు వ్యవసాయానికి దూరమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. జహీరాబాద్ ప్రాంతంలో నీటి వనరులు లేనందునా బోరుబావులపై ఆధారపడి రైతులు పంటలు సాగు చేస్తున్నారు. నేలల స్వభావం వల్ల వాణిజ్య పంటలైన చెరకు, అల్లం, ఆలుతో పాటు వర్షాధార పంటలైన పెసరి, పత్తి, కంది పండిస్తున్నారు. ఒకే పంటను నమ్ముకోకుండా అంతర పంటల సాగుకు ప్రణాళికలను అమలుచేస్తున్నారు. అధిక విస్తీర్ణంలో సాగవుతున్న చెరకు పంటలో ఆదాయం తగ్గిపోవడంతో కొంతమంది రైతులు వివిధ తోటల్లో అంతర పంటలను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. – జహీరాబాద్ టౌన్

జహీరాబాద్ ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో రైతులు చెరకు తోటల్లో అంతర పంటలను సాగుకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా ఉల్లి, పెసర, మినుములు, పాంఆయిల్‌తో పాటు కూరగాయలను సాగు చేస్తున్నారు. ఉన్న భూమిలో రెండు పంటలు పండించడం ద్వారా పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుంది. చెరకు ఏడాది పంట కాగా కూరగాయలు తక్కువ సమయంలో చేతికి వస్తుంది. అంతర పంటల రెండింటిలోనూ అధిక దిగుబడి వస్తుంది. ఎరువులు, పురుగు మందుల ఖర్చుకూడా తగ్గుతుంది. ప్రస్తుతం చెరకు పంటలో అధిక విస్తీర్ణంలో అంతర పంటగా టమాటను పండిస్తున్నారు.


పెరిగిన సాగు విస్తీర్ణం

చెరకు పంట సాగులో కష్టనష్టాలు అధికంగా ఉన్నాయి. విత్తనం నాటి నుంచి కర్మాగారానికి సరఫరా వరకు రైతులు తిప్పలు తప్పడం లేదు. దిగుబడి రాక.. గిట్టుబాటు ధర లేక.. పెట్టుబడులు రాని పరిస్థితులు ఉన్నాయి. సాధారణంగా ఎకరానికి 40 టన్నుల వరకు దిగుబడి రావాలి కానీ... ప్రస్తుత పరిస్థితుల వల్ల 25 టన్నులు దాటడంలేదు. అందుకని రైతులు పెట్టుబడి తగ్గి అధిక దిగుబడిని ఇచ్చే వివిధ పంటల వైపు చూస్తున్నారు. ఈ సంవత్సరం నూతన వంగడంపై ఆసక్తి కనబరుస్తున్నారు.

మేలు రకం విత్తనాలతో లాభాలు

అధికశాతం రైతులు కో 86032, కో 808005 రకాలను సాగు చేస్తుండుగా రెండు సంవత్సరాల నుంచి కొంతమంది రైతులు అధిక దిగుబడిని ఇచ్చే 3102 కొత్త రకం చెరకు పంట సాగు శ్రీకారం చుట్టారు. ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో అంతర పంటగా టమాట సాగవుతోంది. చెరకు పంటలో మధ్యలో ఉన్న గ్యాప్‌లో టమాట మొక్కలను నాటి నీటి తడులు అందిస్తున్నారు. రెండు పంటలు ఒకేసారి వేయడం వల్ల పెట్టుబడులు తగ్గుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఇంకా అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

పెట్టుబడి తగ్గింది



కొన్నేళ్ల నుంచి చెరకుతో పాటు ఇతర అంతర పంటలను పండిస్తున్నాను. ప్రస్తుతం చెరకులో అంతర పంటగా మూడు ఎకరాల్లో టమాట పండిస్తున్నాను. పంట దిగుబడి చాలా బాగుంది. 90 రోజుల్లో పంట చేతికి వస్తుంది. అంతర పంట వల్ల కొంత పెట్టుబడి తగ్గింది. టమాట సాగుతో లాభాలు వస్తాయన్న నమ్మకం ఉంది. నాతో పాటు ఎంతోమంది రైతులు ఈ ఏడాది అంతర పంటగా టమాటను సాగుచేశారు.



ఎల్గోయి గ్రామంలో చెరకులో అంతర పంటగా టమాట సాగు

పేదల సంక్షేమమే లక్ష్యం

బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పేదల సంక్షేమం, దేశ అభివృద్ధి, దేశ భద్రతే బీజేపీ లక్ష్యమని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు గెలుపు కోసం బుధవారం సిద్దిపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కేంద్రం అమలు చేసిన పథకాలను వివరించారు. దేశంలో నరేంద్ర మోదీ, మెదక్‌లో రఘునందన్‌రావు నినాదంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

నంగునూరు(సిద్దిపేట): జేపీ తండాలో నిర్మిస్తున్న దుర్గ, వీరాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి బద్దిపడగకు చెందిన మహేంద్రా గ్రూపు ఆఫ్ చైర్మన్ తడిసిన ప్రశాంత్‌రెడ్డి బుధవారం రూ.2 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటైన జేపీ తండా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేసానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుక్యా భిక్షపతి నాయక్, లక్ష్మణ్ నాయక్, వీరానాయక్, సంపత్, రమేశ్, రాజు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.